# పెద్దమనసు

- కొఠారి వాణీచలపతిరావు

కొంతమందితో మాట్లాడటమే ఎడ్యుకేషన్ అయితే మరికొంత మందితో మాట్లాడటమే కాదు వాళ్ళ ప్రతికదలికను, ప్రతి పనినీ పరిశీలించి చూడటం కూడా ఒక ఎడ్యుకేషనే.

ఆ గురువుకాని గురువు మా పురుషోత్తమరావు బాబాయి అయితే ఆ శిష్యుడుకాని శిష్యుడ్ని నేనే.

అంతప్పటి నుంచీ మా బాబాయిని అత్యంత సమీపం నుంచి గమనించే అవకాశం, అదృష్టం నాకే దక్కాయి.

ఒకే ఊళ్ళో పక్క పక్క ఇళ్ళు కావడంతో.. నాకు ఊహ తెలిసినప్పటినుంచీ.. దాదాపు మా బాబాయి ఇంట్లోనే పెరిగి పెద్దవాడ్నయ్యాను. మా బాబాయి, మా నాన్న అన్నదమ్ముల పిల్లలు.

బాబాయికి కొడుకులు లేకపోవటం, నేను చిన్నప్పుడే తండ్రిని కోల్పోవటం.. వీటిమూలంగానే కాబోలు మా ఇద్దరి మధ్య తండ్రీకొడుకుల బంధం లాంటిదేదో చాలాకాలం నుండి బలపడుతూ వచ్చింది.

నిజానికి మనిషికీ మనిషికీ మధ్య ఏర్పడే బంధానికి చుట్టరికాన్ని మించిన మానసిక సంబంధం ఏదో వుంటుందని అనిపిస్తుంది నాకు. అది సహజీవనం వల్ల ఏర్పడిందై వుండొచ్చు. మంచితనం, పెద్దరికం, ప్రేమభావం వల్లనూ ఏర్పడిందై వుండొచ్చు.

నాకు మాత్రం మా బాబాయితో ఏర్పడిన బంధం వీటన్నింటికలయిక.

ఆయన జీవన విధానం నాకు ఒక తెరిచిన పుస్తకం. అందులో ఆయన ప్రతిమాటా నాకొక 'పుట' అయితే ఆయన గడిపే ఒక్కోరోజు నాకు ఒక్కో అధ్యాయం.

ఇప్పటివరకు ఎన్ని పుటలు తిరగేసానో, ఎన్ని అధ్యాయాలు చదివేసానో అన్నది ఎదుగుతున్న నా మనసులోని అనుభవసారాన్ని అడిగి చెప్పాల్సిందేగానీ లెక్కపెట్టి చెప్పటం కష్టం.

మునిముని చీకట్ల పొద్దులో లేచి తలారా స్నానంచేసి ఇంటిముందు ఓ గంట పచార్లు చేస్తాడు బాబాయి.

ఆ సమయంలోనే తన కంచుకంఠంతో పనివాళ్ళను నిద్రలేపి సంజెకసువు ఊడిపించటం, అరకలు కట్టించడం, కావడితో మంచినీళ్ళ బావికి పంపించటం వంటి పనులు చేయిస్తాడు. ఆయన గొంతు మా యింటి కాంపౌండువాల్‌ను దాటి, మధ్య హాల్లో నవారు మంచంమీద ముసుగుతన్ని పడుకున్న నా చెవుల్లో సైతం దూరిపోయి దిగ్గున లేచి కూచుంటాను నేను. ఓరోజు బంగారం లాంటి నిద్రపాడు చేస్తే ఉండబట్టలేక అనేసాను, ''బాబాయ్.. ఏం కొంప మునిగిపోయిందని అంతపొద్దున్నే లేచి కూచుంటావ్. హాయిగా వెచ్చగా రగ్గు కప్పుకొని ఇంకాసేపు పడుకుందామని ఏ ఒక్కరోజయినా అనిపించదా నీకు?'' అని.

ఆ మాటలకు బాబాయ్ నావంక కోపంగా చూసాడు.

''ఈ జీవితమే చిన్నది.. అందులో ఎక్కువ భాగం నిద్రకుపయోగిస్తే అది మరింత చిన్నదై పోతుంది. నిద్ర మనిషిని ముందు బద్ధకస్తుడిగా, ఆ తరువాత సోమరిపోతుగా తయారుచేసి ఆపైన ఎందుకూ పనికిరాని వాడ్నిగా మార్చేస్తుంది. ఉదయం వేళని సరస్వతి పొద్దు అంటారు. ఆ సమయంలో మెదడు చురుకుగా పనిచేసి ఏది చదివినా ఇట్టే వంటబట్టిపోతుంది. చదువుకునే కుర్రాడివి. ఎండపొద్దు వరకూ పడుకుంటే ముందు ముందు ఎందుకూ పనికిరాకుండా పోతావ్. కాబట్టి నన్ను 'పొద్దున్నే ఎందుకు లేస్తున్నావ్' అని అడగటం మాని 'నువ్వు ఎందుకు లేవటంలేదో' నిన్ను నీవు ప్రశ్నించుకో.'' అని చీవాట్లు పెట్టాడు. ఆ రోజునుంచీ మళ్లీ ఉదయం ఐదుగంటల తర్వాత నేను మంచంమీద వుంటే ఒట్టు.

సూర్యోదయం తర్వాత కర్మసాక్షికి కరాలు మోడ్చి నమస్కారం చేసి ఆ తర్వాత కాళ్ళు కడుక్కుని ఇంట్లోకి వచ్చి పూజగదిలోకి వెళ్ళి ఓ పదినిముషాలు కళ్ళు మూసుకుని దేవుడి ముందు నిల్చొని ఇట్టే బయటికొచ్చేస్తాడు బాబాయ్.

మా పిన్ని మడీ, ఆచారం, పూజలూ, వ్రతాలు అంటూ రోజులో సగభాగాన్ని దేవుడి గదిలోనే గడిపేస్తుంది.

''పిన్ని అలా.. నువ్వు ఇలా? ఎందుకని?'' అని ఒకరోజు ఉండబట్టలేక నేను అడిగేస్తే బాబాయి చిరునవ్వు నవ్వాడు.

''ఆవిడ కోరికల లిస్టు చాలా పెద్దది. అయినా ఆమె పూజావిధానాన్ని, ఆమె నమ్మకాన్ని నేనెందుకు కాదనాలి'' అన్నాడు.

''నువ్వు దేవుడ్ని రోజూ ఏం కోరుకుంటావ్ బాబాయ్?''

''నేను ఏం కోరుకుంటానో చెప్పనా? భగవంతుడా! నువ్వు సృష్టించిన ఈ జగత్తును ప్రకృతి బీభత్సాల నుంచి, కరువు కాటకాల నుంచీ కాపాడు. అనాధలు, దుఃఖితులు లేకుండా అందరూ సుఖసంతోషాలతో జీవించేలా దీవించు.' అని వేడుకుంటాను.''

''మరి నీకోసం ఏమీ కోరుకోవా బాబాయ్?''

''ఎందుకు కోరుకోను. భగవంతుడా ఈ జీవితంలో ఏ ఒక్కరోజూ నాకు పశ్చాత్తాపం పడవలసిన అవసరం రాకుండా చూడు అని కోరుకుంటాను.''

''ఇదేం కోరిక!''

''అర్థంకాలేదా. మనం పశ్చాత్తాప పడాల్సిన అవసరం ఎప్పుడొస్తుంది. ఏదయినా తప్పుపని చేసినప్పుడు, మనవలన ఎవరికయినా అపకారం జరిగినప్పుడు. పశ్చాత్తాపాన్ని మించిన బాధ, నరకం మనిషికి మరొకటి వుండవన్నది జగమెరిగిన విషయం. అది లేనప్పుడు మనం తృప్తిగా, సంతోషంగా బ్రతికెయ్యొచ్చు. తలయెత్తుకుని గర్వంగా తిరగవచ్చు. మనిషికి మనశ్శాంతి అందులోనే వుంది. అందుకే నాకోసం ఆ కోరిక కోరుకుంటాను'' అన్నాడు బాబాయ్.

ఆయన మాట్లాడుతున్నంతసేపూ నన్ను నేను మర్చిపోయి చెవులప్పగించి అలాగే నిల్చుండిపోయాను. బాబాయి మంచితనం, హుందాతనం నన్ను అబ్బురపరిచాయి. ప్రపంచంలో ఇలాంటి మనుషులు కూడా వుంటారా అనిపించింది. బాబాయి ఆరోజు నాకేదో హితోపదేశం చేసినట్లు అనిపించగానే నా మనసు తేటపడినట్లయింది– నాకెంతో అర్థమయినట్లు అనిపించింది. బాబాయిలోని ఒక విశేష స్వభావం ఏమిటంటే, ఎవరు ఎన్ని ప్రశ్నలేసినా, ఎంతగా మాట్లాడించినా విసుక్కోకుండా ఓపిగ్గా సమాధానం చెబుతాడు. ఆసక్తిగా సంభాషణ కొనసాగిస్తాడు.

అందుకే చిన్నవాడ్నయినా నేను ఎంతసేపంటే అంతసేపు ఆయనను మాట్లాడించగలుగుతున్నాను. ఎంతో నేర్చుకోగలుగుతున్నాను.

• • •

నేను హైస్కూలు చదువు ముగించి కాలేజీలో అడు

గుపెట్టాను. మా ఊరు పేరుకు పల్లెటూరయినా అన్ని సౌకర్యాలూ వున్నాయి. ఒక్క మైలుదూరం వెళితే చాలు.. బోలెడు కాలేజీలు, పెద్ద పెద్ద హాస్పటల్స్, షాపింగ్ సెంటర్లు వున్న టౌన్ వస్తుంది. నేను కొత్తగా డిగ్రీ కాలేజీలో అడ్మిషన్ తీసుకుని ఓ సైకిల్ కొనుక్కున్నాను.

ఆరోజు ఉదయమే అమ్మ అంది ''వెళ్ళేముందు బాబాయికి పిన్నికి నమస్కారం చేసివెళ్ళు. ఆయన నీకు తండ్రి సమానుడే కాదు. దైవసమానుడు కూడా.'' అని. నిజానికి ఆ విషయం అమ్మ నాకు చెప్పాల్సిన అవసరం లేదు.

అయినా నా మీది వాత్సల్యం, ఆయన మీద గౌరవం ఆమెతో అలా చెప్పించాయి. నాన్నపోయిన దగ్గరి నుంచి మాకుటుంబానికి పెద్దదిక్కుగా అండగా నిల్చిన వ్యక్తి అని బాబాయి మీద అమ్మకు బోలెడు గౌరవం, కృతజ్ఞత. అయినా ఆ భావాలను ఆమె ఎప్పుడూ బాబాయి ముందు వ్యక్తం చేయదు. పండగలకూ, పబ్బాలకూ 'వదినా' అంటూ వచ్చి గౌరవంగా తన కాళ్ళకు నమస్కరించే ఆ దంపతులకు ఆశీస్సులను, ప్రేమను మాత్రమే పంచి యిస్తుంది. అమ్మ, పిన్ని వరసకు తోడికోడళ్ళయినా స్వంత అక్కాచెల్లెళ్ళలా వుంటారు.

బాబాయి ఇద్దరు కూతుళ్ళూ పెళ్ళిళ్ళు చేసుకుని అత్తవారిళ్ళకు వెళ్ళిపోయిన తర్వాత ఆ రెండు కుటుంబాలకూ కాలక్షేపానికి పనికొచ్చేవాడ్నీ, కావలసినవాడ్నీ నేనే అయ్యాను. బాబాయి వెంట పొలానికి వెళ్ళడం, పిన్ని వంటింట్లో పని చేసుకుంటున్నప్పుడు ఆమె కూడా తిరుగుతూ కబుర్లు చెప్పడం, అమ్మ గోడమీది నుంచి 'బాబూ!' అంటూ కేకవేస్తే 'వస్తున్నా' అంటూ అటువైపు పరుగుతీయడం ఇది స్కూలు లేనప్పటి నా దినచర్య.

నేను బాబాయి ఇంటికి వెళ్ళేసరికి ఆయన భోజనానికి లేవబోతూ కనిపించాడు.

''రారా అబ్బాయ్. రా! కూర్చో!' అని నన్నూ భోజనానికి పిల్చి 'సీతా! ఇంకో కంచంలో కూడా వడ్డించు'' అని వంటింటివైపు చూస్తూ పురమాయించాడు.

బాబాయి ఒకసారి ఏదయినా అన్నాడంటే ఇక దానికి తిరుగుండదు. ఎదుటివాడు నసిగాడంటే చీవాట్లు పెడతాడు. ఆ విషయం అనుభవం వున్నవాడ్ని గనుక మారుమాట్లాడకుండా వెళ్ళి బాబాయి పక్కన పీట మీద బాసింపట్లు వేసుకుని కూర్చున్నాను.

పిన్ని చిరునవ్వుతో నిండు పళ్ళెం తెచ్చి ముందు పెట్టింది. అక్కడే మా ఎదురుగా కూర్చుని ఆప్యాయంగా వడ్డించింది. పిన్ని మా దొడ్డ ఇల్లాలు. బాబాయికి సరైన జోడీ. విసుగు, కోపం.. ఇవి ఎప్పుడూ నేను ఆమె ముఖంలో చూడలేదు.

''సరిగ్గా తిను. ఏమిటా కెలకటం?'' గద్దించాడు బాబాయి.

''కూర బాగాలేదా?'' ప్రశ్నించింది పిన్ని.

''నీ వంటకు వంకా పిన్నీ. చేతిలో గరిట పట్టుకుని నిల్చుంటే నువ్వు సాక్షాత్తు ఆ అన్నపూర్ణాదేవివే కాదూ.'' అన్నాను.

అది పొగడ్తకాదు. ప్రత్యక్షర సత్యం. ఆమె వంట రుచిగా వుండటమే కాదు. అర్ధరాత్రి సమయంలోనయినా వచ్చి తలుపు తట్టిన అన్నార్తులకు లేదనకుండా అన్నం పెట్టే మహా ఇల్లాలు ఆమె.

ఇక బాబాయి విషయానికి వస్తే ఆయన భోజనప్రియులు మాత్రమే కాదు అన్నాన్ని సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపంగా భావించే మనిషి. ఎక్కువసమై అన్నం కంచంలో వదిలేసినా, కిందామీదా పడేస్తూ భోజన సమయంలో నిర్లక్ష్యవైఖరి చూపించినా ఆయన సహించేవాడు కాదు.



పట్టెడు మెతుకులు కరువై, కాలే కడుపులతో ఈలోకంలో ఎంతమంది 'అలో లక్ష్మణా!' అని ఏడుస్తున్నారో తెలిస్తే ఒక్క మెతుకుక్కూడా వృధాగా పారేయటానికి మనసు ఒప్పదు ఎవరికైనా. అది తెలియని వాళ్ళకు తెలిసేలా చెయ్యాలంటే ఒకటే మార్గం.. నాలుగు రోజులు అన్నం పెట్టకుండా కడుపు మాడ్చడమే- అని కాస్త కఠినంగానే మందలించేవాడు. అందుకే బాబాయి పక్కన కూర్చుని అన్నం తినాలంటే నేను చాలా జాగ్రత్తగా వుంటాను.

తలవంచుకుని అన్నం తింటున్నాను. బాబాయి పెరుగు జుర్రుకుంటున్నాడు. ఇంతలో తలుపు చప్పుడయింది.

''ఎవరో తలుపు కొడుతున్నట్లున్నారు చూడు'' అన్నాడు బాబాయి పిన్ని నుద్దేశించి. పిన్ని తలుపు తీసింది. ఎవరిదో ఆడగొంతు వినిపించింది బైట. పిన్ని ఆమెతో కాసేపు ఏదో మాట్లాడి ''లోపలికి రండి'' అని ఆహ్వానించి లోపలికి తీసుకొచ్చింది.

నేనూ, బాబాయీ ఇద్దరం ఒకేసారి తల యెత్తి చూసాం. పిన్ని వెంట లోపలికి వచ్చి



## ఇద్దరూ ఇద్దరే!

''నేను తాలింపు పెట్టానంటే వీధి వీధంతా ఘుమఘుమలాడి పోవాల్సిందే'' చెప్పింది కాంతమ్మ.

''నేను పోగ పెట్టానంటే, వీధేం ఖర్మ. ఊరు ఊరంతా ఖాళీ అయిపోవాల్సిందే'' చెప్పింది ఆండాళ్ళు.

## పెళ్లి

''మా అమ్మాయికి పెళ్లి చేసేస్తే నా గుండెలమీద గ్యాస్ బండ దింపుకున్నట్టేనయ్యా'' అన్నాడు రామారావు, రాఘవరావుతో.

''గుండెలమీద కుంపటి అని కదా అంటారు?'' అనుమానంగా అడిగాడు రాఘవరావు.

''మా అమ్మాయి కాస్త బొద్దుగా వుంటుందిలే'' చెప్పాడు రామారావు.

**-కొత్తపల్లి ఉదయబాబు** (తాడేపల్లిగూడెం)

## తేలిక దుస్తులు

రెడీమెడ్ బట్టల షాపులోకి ప్రవేశించిన ఒక కస్టమర్ సేల్స్‌మెన్‌తో ''నాకు ఒక జత వేసవి దుస్తులు కావాలి. బట్టా, రేటు రెండూ అతి తేలికగా ఉండాలి సుమా'' అని నొక్కి చెప్పాడు.

ఒక్క నిముషంలో సేల్స్‌మెన్ రెండు కట్‌డ్రాయర్స్ తీసుకొచ్చి కస్టమర్ చేతిలో పెట్టాడు.

**- తమదాల శేషగిరి** (తుని)

## షాపింగ్

''ఏమండీ! పక్కింటి పిన్నిగారు షాపింగ్‌కు కాస్త తోడు రమ్మంది. వెళ్ళిరానా...?'' అడిగింది జయ.

''ఓ.. వెళ్ళు. కానీ.. ఒక షరతు?''

''ఏమిటది?''

''నీవు అక్కడ చూసినవి చూసినట్లుగా మరచిపోవాలి.'' చెప్పాడు వార్నింగుగా సునీల్.

**-బి.వి.ఎస్.బాబు** (తెనాలి)




ఆమె ఓ నడివయసు స్త్రీ. కాశపోసి కట్టిన చీరలో కాస్త పొట్టిగా ఒక మోస్తరు లావుగా వుంది. నుదురు బోసిగా, కళ్ళు విచారంగా వున్నాయి. ''వీరు కమలమ్మగారట. పక్కవూరయిన సిరిపల్లె వీరి నివాసస్థలమట..'' అని చెప్పి ''మీరు కూర్చోండి. మీకు మజ్జిగ తెస్తాను.'' అని లోపలికి వెళ్ళిపోయింది పిన్ని.

''మిమ్మల్ని చూస్తుంటే చాలా విచారంగా కనబడుతున్నారు. ఏం జరిగిందమ్మా. నేనేమయినా మీకు సహాయం చేయగలనా? ఇది మీఇల్లే అనుకుని నిశ్చింతగా, నిర్మొహమాటంగా ఉండొచ్చు మీరు'' అన్నాడు బాబాయి ఆత్మీయంగా.

ఆ ఆప్యాయతకు కరిగిపోయి కంటనీరు పెట్టుకుంది ఆమె.

''బాబుగారూ.. మిమ్మల్ని గురించి విని మీ సహాయాన్ని కోరివచ్చాను. మీ ఇంట్లో ఏదైనా పని ఇప్పించండి. పనిచేసి, నాలుగు మెతుకులు తిని నిశ్చింతగా ఈ శేషజీవితాన్ని గడుపుతాను.'' అంది ఆమె.

''నీకు ఎవరూ లేరా అమ్మా!''

''ఒక కొడుకు ఉన్నాడు బాబుగారూ.. కానీ నా కోడలు గంపగయ్యాళి కావడంతో ఆవిడ చేతిలో కీలుబొమ్మ అయ్యాడు. సూటీపోటీ మాటలు, స్వేచ్ఛలేని బ్రతుకు, వీటితో ఆ ఇల్లు నాకో నరకంలా తయారయింది. అందుకే ఇల్లు వదిలి వచ్చేసాను.''

''ఇంట్లో చెప్పి వచ్చారా అమ్మా.. ఎందుకడుగుతున్నానంటే మీరు కనిపించకపోయేసరికి మీ ఇంట్లో వాళ్ళు ఖంగారు పడతారు. వాళ్ళు పాపం ఎక్కడని వెతకగలరు?''

''చెప్పేవచ్చాను. అయినా 'పీడపోయిందని' సంతోషిస్తారేగానీ వాళ్ళేమీ బాధపడరు.''

''తప్పమ్మా పెద్దవారు! మీరలా మాట్లాడకూడదు. పిల్లలు తప్పుచేస్తే క్షమించాల్సిన కన్నతల్లులు మీకింత తొందరపాటు నిర్ణయం సరికాదు. కుటుంబ కలహాలు.. అన్నంలో అడపాదడపా పంటికింద కటుక్కుమనిపించే రాళ్ళలాంటివి. ఎక్కడో ఒక రాయి వచ్చిందని అన్నాన్ని పారేసుకుంటామా. మీ కోడలిది చిన్నతనం. తెలియక కాస్త దురుసుగా ప్రవర్తిస్తే పెద్దమనసుతో మీరే కాస్త ఓర్పు వహించి ప్రేమతో, అవగాహనతో ఆమె మనసుకు దగ్గరయే ప్రయత్నం చేస్తే పోయేది. సరే.. ఆ విషయం అలా వుండనివ్వండి. ఏదయినా చెప్పినంత తేలిక కాదనుకోండి. మీరు శారీరకంగా, మానసికంగా చాలా అలసిపోయి వున్నారు. వెళ్ళి భోజనం చేసి కాస్త రెస్ట్ తీసుకోండి. ఇక్కడ మీరు ఎన్నిరోజులంటే అన్ని రోజులు హాయిగా వుండవచ్చు. ఇది మీ తమ్ముడి ఇల్లే అనుకోండి. నా ఆలోచన అంతా ఏమిటంటే మీరు ఇక్కడ వుండటంవల్ల మీ కొడుకు, కోడలికి ఎలాంటి లోకనింద రాకూడదన్నదే... వెళ్ళండమ్మా లోపలికి..'' అని ''సీతా! వీరిని తీసుకెళ్ళు'' అని పిన్నిని పిలిచాడు బాబాయి. పిన్ని వచ్చి ఆమెను భుజం మీద చెయ్యేసి ఆప్యాయంగా వంటింట్లోకి తీసుకెళ్ళింది.

మౌనంగా అదంతా చూస్తూ, వాళ్ళ మాటలు వింటూ కూర్చున్న నాకు ఆశ్చర్యమేమీ కలగలేదు. ఎందుకంటే బాబాయి ఇంట్లో అలాంటి సంఘటనలు అడపాదడపా మామూలే.

• • •

నేను డిగ్రీలోకి అడుగుపెట్టగానే అమ్మ నా ఉపనయనం చేయాలన్న తన కోరికను పిన్ని, బాబాయిల ముందు వ్యక్తం చేసింది.

బాబాయి కళ్ళళ్ళో బోలెడు ఆనందం, ఉత్సాహం ఉరకలు వేయడం నాకు స్పష్టంగా కనిపించింది.

''వదినా! ఈ భారాన్ని నా భుజాల మీద పెట్టి నువ్వు నిశ్చింతగా వుండు. ఈ కార్యాన్ని నేను స్వయంగా, ఘనంగా జరిపించి నాకు కొడుకులు లేని లోటును 'అబ్బాయి' ద్వారా తీర్చుకుంటాను'' అని తెగ సంబరపడిపోయాడు.

నా ఉపనయం ఏర్పాట్లు చాలాసందడిగా ప్రారంభమయ్యాయి.

కావలస్సిన సామాన్లను అమ్మ, పిన్ని బస్తీవెళ్ళి స్వయంగా తెచ్చుకున్నారు. బాబాయి ఆహ్వానపత్రికలను అచ్చు వేయించి తెస్తే పోస్టు చేయడంలో నేను సాయపడ్డాను. నా ఉపనయనానికి బంధువులందరూ వచ్చారు. మా అక్కయ్యలు ఇద్దరూ.. అంటే మా బాబాయి కూతుళ్ళు భర్త, పిల్లలతో సహా వచ్చేసారు.

బాబాయి ఇంటిముందు పందిరేసి, మామిడాకు తోరణాలు కట్టారు. ఇల్లంతా అలికి ముగ్గులు పెట్టారు. ఎటుచూసినా అందంగా, సందడిగా వుంది. అందరి ముఖాల్లోనూ ఆనందం వెల్లివిరుస్తోంది. పిన్ని, బాబాయి వచ్చి పీటల మీద కూర్చున్నారు. వాళ్ళిద్దరి మధ్యన పసుపు బట్టలతో నేను కూర్చుంటే నాకెంత ఆనందంగా వుందో చెప్పలేను.

ఆ దృశ్యం చూసిన అమ్మ ఆనందంతో కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

బాబాయి అంతటి గొప్పమనిషి.. ముసుగులో నా చెవిలో గాయత్రీ మంత్రం చెబుతుంటే నాకు నేను బాలగణపతిగా ఆయన సాక్షాత్తు ఆ పరమశివుడిగా ఒక అద్భుత భావం కలిగి నాకెంతో గర్వంగా అనిపించింది. పిన్ని చేతులమీదుగా మాతృభిక్షను అందుకున్నాను.

బ్రహ్మచారుల బంతిలో మా అక్కయ్యలిద్దరూ నాకు అటొకరు, ఇటొకరుగా కూర్చుని సహపంక్తి భోజనం చేయటం నాకొక మర్చిపోలేని అనుభూతిని కలిగించింది.

భోజనాల తరువాత అక్కయ్యలకు, బావలకు బట్టలు పెట్టడం కోసమని.. వాళ్ళు ఎక్కడవున్నారో చూసిరమ్మని అమ్మ చెబితే పడమటింటి గదివైపు వెళ్ళాను.

లోపలికి అడుగుపెట్టబోయిన వాడ్ని చటుక్కున కాలువెనక్కు తీసుకున్నాను ఏవో మాటలు వినిపించి.

అది పెద్ద బావ గొంతు.

''... ఉన్నది హారతి కర్పూరంలా కరిగించివేసే వరకు మీనాన్నకు నిద్రపట్టేలా లేదు. దానధర్మాలు, దిక్కులేనివాళ్ళకు ఆశ్రయం కల్పించటాలు ఇవే అనుకుంటే ఇప్పుడు తన ఖర్చుతో శుభకార్యాలు చేయించటం కూడా మొదలుపెట్టాడు. ఇప్పుడు ఈ ఒడుగుకి కాస్త ఖర్చయివుంటుందా..?''

ఈసారి చినబావగారి గొంతు.

''ఈ అబ్బాయినే మామగారు ముందు ముందు దత్తత తీసుకున్నా మనం ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు. రేపు తలకొరివి పెట్టేవాళ్ళు పున్నామ నరకానికి పంపేవాళ్ళు ఎవరూ లేరనే వంకతో ఏదో ఒక ఫైన్ మార్నింగ్ ఆ శుభకార్యం కూడా జరిపించేస్తారు. ఆహ్వానాలు అందగానే ఇలాగే వెర్రిముఖాలు వేసుకుని వచ్చి భోజనాలు చేసి వెళ్ళటం ఒక్కటే మనం చేయాల్సింది అన్నగారూ-''

''అసలు ఇదంతా ఆ పిల్లాడి తల్లి ఆడుతున్న నాటకంలా అనిపిస్తోంది. అక్కడ ఏమీ లేదుగనుక చిన్నప్పటినుంచీ వాడ్ని ఈ ఇంట్లో అలవాటు చేసి ఆస్తి కాజేయాలని చూస్తున్నది.''

''స్టాప్ఇట్'' ఉన్నట్టుండి పెద్దక్క పెద్దగా అరిచింది.

''మీరిద్దరూ కల్సి మానాన్నను గురించి, మా పెద్దమ్మను గురించి ఇలా మాట్లాడుతుంటే మీకు భార్యలమయినందుకు నేనూ, చెల్లీ సిగ్గుపడుతున్నాం. ఈ ఇంట్లో పుట్టి పెరిగినవాళ్ళం.. పెద్దమ్మ ఆలనా, పాలనలో కాలుకింద పెట్టకుండా గారాబాలు పోయిన వాళ్ళం. వాళ్ళేమిటో, వాళ్ళసంస్కారం ఎంత గొప్పదో మాకు తెలుసు. వాళ్ళను గురించి ఇంకొక్కమాట చులకనగా మాట్లాడినా మేం భరించలేం-'' అంది పెద్దక్క గాద్గదిక స్వరంతో.

చిన్నక్క సుపరిచిత కంఠస్వరం అక్క గొంతును అనుసరించింది ఈసారి.

''మానాన్నగారు ఎప్పుడూ అంటూ వుంటారు- నా అల్లుళ్ళే నా కొడుకులు అని. ఆయన మీమీద పెట్టుకున్న నమ్మకానికి, ప్రేమకు మంచి గుణపాఠం చెప్పారు. కడుపున పుట్టకపోయినా మిమ్మల్ని కొడుకులు అనుకున్నందుకు 'కాదు.. మేము అల్లుళ్ళమే' అని అచ్చం దశమగ్రహం లాగే ప్రవర్తిస్తున్నారు. మేమిద్దరం పెళ్ళిళ్ళు చేసుకుని మా మొగుళ్ళతో, పిల్లలతో మేమెక్కడో దూరంగా కాపురాలు చేసుకుంటుంటే ఈ వయసులో మా తల్లిదండ్రుల ఒంటరితనాన్ని దూరం చేస్తూ ఆసరాగా వుంటున్నారు పెద్దమ్మ, తమ్ముడు. వాడు మా తోడబుట్టిన వాడు కాకపోయినా అంతకన్నా ఎక్కువగా మమ్మల్ని అభిమానిస్తాడు. తండ్రిలేని పిల్లవాడు గనుక మానాన్ననే తన 'నాన్న'గా భావించి చిన్నప్పటి నుండి అంటిపెట్టుకుని తిరుగుతున్నవాడు, మా రెండు కుటుంబాల మధ్య వున్నది ప్రేమాభిమానాలు, అండదండలు ఇవేగానీ ఆస్తిపాస్తులు, నోట్లలెక్కలు ఇవికాదు..'' అంది చిన్నక్క.

''ఫర్ యువర్ కైండ్ ఇన్ఫర్మేషన్ ఈరోజు ఉపనయనానికి అయిన ఖర్చు అంతా మా పెద్దమ్మదే గానీ మా నాన్నది కాదు. మీరిలా అనుకుంటారని ఆమెకు ముందే అనిపించిందో ఏమో- 'నాన్న ఖర్చంతానాదే' అన్నా పెద్దమ్మ ఒప్పుకోలేదు. శివపార్వతుల్లా మీరిద్దరూ పీటల మీద కూర్చుని వాడి మెళ్ళో ఓ జంధ్యం పోగు వెయ్యండి చాలు.. అదే మహాభాగ్యం. ఆ ఇల్లు చిన్నది గనుక ఈ ఇంట్లోనే ఈ శుభకార్యం జరిపించండి. అని అన్నదట'' అంది పెద్దక్క.

అలా అని ఆ అక్కచెల్లెళ్ళిద్దరూ విసురుగా బయటికి వచ్చేస్తుంటే నేను పక్కకు తప్పుకున్నాను.

ఊహించని ఈ హఠాత్ పరిణామం వల్లనో ఏమో బావల గొంతులు మళ్ళీ వినిపించలేదు.

బావలిద్దరూ ఇంజనీర్లు. అంత ఉన్నతమైన హోదాలో వుండే అలా మామగారి ఆస్తిపాస్తులను ఆశిస్తున్నారంటే నాకు అనిపిస్తుంది. చదువుకి.. సంస్కారానికి ఉండే లంకెను కూడా 'స్వభావం' తెంపేస్తుందేమో అని.

అక్కలిద్దరూ బాబాయి పోలికలను మాత్రమే కాదు ఆయన మంచితనాన్ని కూడా పుణికి పుచ్చుకున్న వాళ్ళు. పెరిగి పెద్దవుతున్నప్పుడే ఆయన ఔన్నత్యాన్ని అందుకోజూచిన వాళ్ళు. అందుకే మాటల్లో వాళ్ళ సంస్కారం అలా పరిమళించగలిగింది. మొత్తానికి బాబాయి కూతుళ్ళనిపించుకున్నారు అనుకున్నాను మనసులోనే మెచ్చుకుంటూ.

• • •

రోజులాగే ఆరోజు కాలేజీ అయిపోయాక సైకిల్ మీద ఇంటికొస్తుంటే ఓ హాస్పటల్ ముందు బాబాయి కనిపించాడు ఎవరితోనో మాట్లాడుతూ. నాప్రాణాలు పైనే పోయినట్లు అనిపించింది.

సైకిల్ బాబాయి ముందు ఆపి ''బాబాయ్.. ఇక్కడున్నావేమిటి?'' అని అడిగాను ఆత్రంగా.

''ఏంలేదులే. ఖంగారుపడకు'' అని నాకు చెప్పి ''ఇంక నేను వస్తాను బాబూ.'' అని ఆ మాట్లాడుతున్న యువకుడితో అన్నాడు బాబాయ్. అతను అకస్మాత్తుగా బాబాయ్ రెండు


## జంతువుల వేలం

ఇళ్ళని వేలం వేయడం మనకు తెలిసిందే! అయితే ఈ మధ్య దక్షిణాఫ్రికాలోని జూ యాజమాన్యానికి అక్కడి వన్య ప్రాణులను సాకడం పెద్ద భారంగా తోచి, వాటిని వేలం వేసి అమ్మేయడానికి నిశ్చయించుకున్నారు. ఎవరైనా ప్రజలు కొనుక్కొని, ఇళ్ళలో పెంచుకోవచ్చని ఓ రూల్ పెట్టారు. కె.జె.డమ్ 2000 వైల్డ్ లైఫ్ వేలంలో 110 దేశాలు నుండి జంతువులను కొనుక్కోడానికి అనేకమంది విచ్చేసారుట. వీటి పోషణకు అధిక మొత్తంలో సొమ్ము కావలసి రావడమే వారికి పెద్ద తలనొప్పిగా తయారయిందిట. ఇలా వేలం వేసినవాటిలో రైనోలు ఎక్కువగా వున్నాయట. సుమారు రెండు వందల రైనోలని వేలంలో అమ్మగా, ఇంకా కొన్ని జింకలు, జీబ్రాలు అమ్మవలసి వుందిట. ఎంత పిటీ కదా!


## బిన్‌లాడెన్‌పై కసి

బిన్‌లాడెన్ అంటే విపరీతమైన అసహ్యమేకాదు కోపం కూడా అమెరికన్లకి. అందుకే ఈమధ్య బిన్‌లాడెన్ మొహంతోవున్న పటాకులను కొని, వాటిని అంటించి, పేల్చి ఆనందించారట. అన్నట్టు ఈ బాణాసంచాలన్నీ చైనా వారు తయారు చేసినవే. జూలై నాలుగున అమెరికావాళ్లు బిన్‌లాడెన్ ముఖంతోవున్న పటాకులను కాల్చి పండగ చేసుకొని ఆనందించారు. అంతేకాదు బిన్‌లాడెన్ ముఖం వున్న బొమ్మలకు గుండు సూదులు గుచ్చి మరీ ఆనందించారుట. ఏది ఏమైనా లాడెన్‌ని తలుచుకోకుండా వాళ్ళు వుండలేకపోతున్నారు. గొప్ప విలనే కదూ!

\- ప్రియ



## నాగ్ మన్మధుడా!



తనకంటూ స్పెషాలిటీ వున్న నటుడు నాగార్జున. అందుకే ఈసారి తను నటించబోయే సినిమా పేరు 'మన్మధుడు'గా డిసైడయ్యాడు. అలాగే నాగ్‌గారూ! సంతోషం!

\- ప్రియ

## విజయ రహస్యం

తెల్లటి అమ్మాయిల్ని మాత్రమే అభిమానించి ప్రోత్సహించే బాలీవుడ్‌లో నల్లగా వుండే ఆమె నెగ్గు కురాగలదా? అన్న సినీ పండితుల సందేహాల్ని పటాపంచలు చేస్తూ తన నటనతో ప్రత్యేక గుర్తింపు పొందింది బిపాషాబసు. ఒకప్పటి తారలైన రాఖీ, పర్వీన్‌బాబీ, షబనాఆజ్మీలను తలపించే విధంగా వున్నావంటూ ఆమెకు ఎంతోమంది అభిమానులు ఉత్తరాలు రాస్తున్నారట. ఆమె విజయ రహస్యానికి ఇలాంటి అభిమానుల ప్రోత్సాహమే కారణమేమో!

\-గోగుమళ్ల కవిత

చేతులూ పట్టుకుని కళ్ళకద్దుకుంటూ ''మీ ఋణం ఈ జన్మలోనే కాదు- ఎన్నెన్ని జన్మలెత్తినా తీర్చుకోలేం. ప్రత్యుపకారంగా మీకేమి చేయకలేకపోతున్నాను. క్షమించండి.'' అని కళ్ళనీళ్ళ పర్యంతం అవుతున్న ఆ వ్యక్తివంక నేను ఆశ్చర్యంగా చూస్తుండిపోయాను.

''మిమ్మల్ని నాకారులో ఇంటిదగ్గర దిగబడతాను. రండి.''

''అవసరంలేదు. మీరు బాబు దగ్గర వుండండి.'' అంటున్నాడు బాబాయి.

''పోనీ నేను బాబు దగ్గర వుంటాను. మిమ్మల్ని మా డ్రయివరు దింపివస్తాడు. మీరు కాస్త నీరసంగా వున్నారు. దయచేసి కాదనకండి'' అని ప్రాధేయపడగా 'సరే'నని అంగీకరించి నావంక తిరిగి ''ఏరా! నీసైకిల్ ఎక్కడన్నా పెట్టి నువ్వూ నాతో రారాదూ'' అన్నాడు బాబాయ్.

అక్కడికి నాలుగిళ్ళ అవతలే మా ఫ్రెండ్ ఇల్లు ఉంది. సైకిల్ అక్కడపెట్టి వచ్చి కారులో బాబాయి పక్కన కూర్చున్నాను. మా వూరు నుంచి రోజూ అక్కడికి వచ్చేవాళ్ళు కోకొల్లలు వుంటారు. ఎవర్ని లిఫ్ట్ అడిగినా సంతోషంగా ఇస్తారు. కనుక రేపు కాలేజీకి రావడం నాకో సమస్యేం కాదు.

''బాబాయ్! ఎవరతను? నువ్వు హాస్పటల్‌కి ఎందుకొచ్చావ్?'' విషయం తెలుసుకోవాలన్న తొందరలో వుండబట్టలేక అడిగేసాను.

''నీకు తెలియదా.. నేను రక్తం ఇవ్వటానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ హాస్పటల్‌కి వస్తూనే వుంటాను. నాది చాలా రేర్ గ్రూప్ అయిన 'ఎ.బి.నెగటివ్'. నా గ్రూపు రక్తం దొరక్క పేషెంట్లు చాలామంది ప్రమాద పరిస్థితిలోకి వెళిపోతుంటారని తెలిసినప్పటి నుంచే ఇలా రక్తం ఇవ్వటం ఒక అలవాటుగా పెట్టుకున్నాను. అదిగాక ఏవయినా ఎమర్జన్సీ కేసులు వచ్చినప్పుడు హాస్పటల్ వాళ్ళు నాకు ముందుగా ఫోన్ చేసి ఇంటికి వెహికల్ పంపిస్తారు. లేకుంటే పేషెంట్ తాలూకు బంధువులే ఎవరో ఒకరు వస్తుంటారు ఉండబట్టలేక. అదిగో.. ఇందాక నాతో మాట్లాడుతున్నాడే ఆయన కొడుకుకి యాక్సిడెంట్ అయి తలకు బలమైన గాయం అయింది. డాక్టర్లు ఆపరేషన్ చేయాలన్నారు. నారక్తం అవసరంపడి..'' బాబాయి చెప్పుకుంటూ వెళుతున్నాడు. నేను ఉద్వేగాన్ని అణుచుకోలేక ''యూ ఆర్ గ్రేట్ బాబాయ్'' అనేసాను.

''ఏం గ్రేట్.. నా ముఖం.. వాళ్ళకి ఆపదలో అవసరానికి వచ్చేది నా ఒంట్లో వుంది గనుక ఇస్తున్నాను. ఈ శరీరం, ఈ జన్మ వున్నదెందుకు? ఎవరికయినా వుపయోగపడటానికేగా. ఇప్పుడు నా బాధల్లా ఏమిటంటే.. ఇంకో ఏడాదికి నేను వయసు కారణంగా రక్తం ఇచ్చే అర్హతను కోల్పోతాను. అప్పుడు ఎలాగా అన్నదే నా చింత.'' అన్నాడు బాబాయి దిగులుగా.

ఆ సమయంలో బాబాయిలో నాకు భగవంతుడు కనిపించాడు.

''ఎంత మంచిపని చేస్తున్నావ్ బాబాయ్'' అన్నాను ఆయన ముఖంలోకి గర్వంగా చూస్తూ.

''మంచి మాటేమిటోగానీ రక్తం ఇచ్చిన రోజు నాకు చాలా తృప్తిగా వుంటుందిరా అబ్బాయ్. ఏక్సిడెంట్ అయిన ఆ పిల్లవాడి తండ్రి, తల్లి పాపం ఎంతగా ఏడుస్తున్నారో నేను వెళ్ళేసరికి. నా ఒంట్లోని ఆఖరి రక్తం బొట్టువరకు అయినా యిచ్చి ఆ పిల్లవాడ్ని బతికించాలన్నంత ఆవేశం కలిగింది నాకు. సమయానికి నేనిచ్చిన రక్తం వల్ల తమ పిల్లవాడికి ప్రమాదం తప్పిందని డాక్టర్ చెప్పగానే ఆ కన్నవారి కళ్ళల్లో ఎంత సంతోషమో చూసిన నాకే తెలుసు. ఇలాంటి సంఘటనలు ఈరోజే కాదు.. ఇంతకు ముందు కూడా చాలాసార్లు చూసాను. అందుకే నా రక్తం ఇతరులకు అక్కరకు వచ్చినప్పుడల్లా నాకు తృప్తిగా, ఆనందంగా వుంటుంది'' అన్నాడు బాబాయ్.

మాటల్లోనే మా ఇల్లు వచ్చేసింది.

మమ్మల్ని దింపి డ్రైవర్ వినయంగా నమస్కారం చేసి వెళ్ళిపోయాడు.

మేరు పర్వతమంత మహోన్నతమైన వ్యక్తిత్వంగల బాబాయినే తలుచుకుంటూ ఆ రాత్రి నిద్రపోయాను. సాటి మనుషులకోసం, ఈ సమాజం కోసం బాబాయి ఇంత చేస్తుంటే మరి నేనేం చేస్తున్నాను అన్న ప్రశ్నకు తొలిసారిగా ఆ రోజే నాలో అంకురార్పణ జరిగింది.

నేను చదువు పూర్తిచేసుకుని ఉద్యోగ ప్రయత్నంలో వున్నాను. ఇంకా పైచదువులు చదవమని బాబాయి నన్ను ప్రోత్సహిస్తున్నాడు. అలాంటి సమయంలో అనుకోని ఘోరం జరిగి మా అందరి బ్రతుకులను చీకటిమయం చేసింది.

రోజూలాగే ఆరోజూ బాబాయ్ ఉదయాన్నే నిద్రలేచి తన కంచుకంఠంతో నన్నూ నిద్రలేపుతాడని అనుకున్నాను. ఆ గొంతు కోసమే ఎదురుచూస్తూ ముసుగు తన్ని పడుకున్నాను. కానీ- బాబాయి గొంతు వినిపించలేదు.


దానికి బదులు ఘొల్లుమన్న పిన్ని ఏడుపు వినిపించింది.

అమ్మ, నేను పరుగు పరుగున అటువైపు వెళ్ళాం.

బాబాయి మంచంమీద పడుకున్నవాడు పడుకున్నట్టే వున్నాడు.

''ఏమయింది? ఏమయింది?'' అన్నాను ఖంగారుగా.

''బాబాయి మాట్లాడటంలేదు. ఏమయిందో తెలియటం లేదు'' అంది పిన్ని ఏడుస్తూనే. కమలమ్మగారు అరికాళ్ళు రుద్దుతోంది గబగబా. అమ్మ



బాబాయి కనురెప్పలు తెరిచి చూస్తోంది. ఏదో స్ఫురించినట్లు కాగానే నా కాళ్ళల్లో, చేతుల్లో చైతన్యం వచ్చింది. సైకిల్ తీసుకొని దాన్ని డాక్టర్ ఇంటికి పరుగులు పెట్టించాను. వంట్లోని శక్తినంతా కూడగట్టుకొని బలంగా పెడల్స్‌పై కాళ్ళుంచి తొక్కాను గిరగిరా.

డాక్టరు వచ్చాడు.. నాడి, ఐ బాల్స్ పరీక్షించి ఓ గంటక్రితమే ప్రాణం పోయిందని నిర్ధారించాడు.

ఆ మాట వినగానే నాకు కాళ్ళూ, చేతులూ ఆడలేదు. నోట మాట రాలేదు.

నా సర్వస్వాన్నీ అకస్మాత్తుగా ఎవరో దోచేసుకున్నట్లు కళ్ళ ముందు అంతా శూన్యం... కనిపించి భయపడిపోయాను. బాబాయి లేని ఆ ఇంటినీ, బాబాయి లేని నన్నూ నేను ఊహించుకోలేకపోయాను.

అంతేకాదు బాబాయి లేని ఈ ప్రపంచమే నాకు అర్ధరహితంగా అనిపించింది.

బాబాయిని కిందపడుకోబెట్టారు.

అమ్మ, పిన్ని ఒకళ్ళనొకళ్ళు కౌగిలించుకొని బావురుమని ఏడుస్తున్నారు. మంచితనాన్ని తమలో నింపుకుని నిండుగా వుండే బాబాయి కళ్ళు ఇప్పుడు మూతలు పడ్డాయి.

చిరునవ్వులు చిందే ఆయన పెదవులు ఇప్పుడు నలుపు రంగుకు తిరిగి పెంకుల్లా మారిపోతున్నాయి.

'బాబాయ్.. బాబాయ్' అంటూ గుండెలవిసిపోయేలా ఏడ్చాను. అందరికీ ఫోన్లు, టెలిగ్రాములు వెళుతున్నాయి.

ఎందరి ఇళ్ళల్లోనో దీపంపెట్టిన బాబాయి తలవైపు ఇప్పుడు దీపం పెట్టబడింది.

అంత దుఃఖంలోనూ ఎవరో పిలిచినా చెవిలో ఏదో చెప్పినట్లు బాబాయి రెండు రోజుల క్రితం నాకు చెప్పిన విషయం గుర్తుకు వచ్చి బాబాయ్ పుస్తకాల అలమారావైపు పరుగెత్తాను. భగవద్గీత మధ్యలో నుంచి ఒక తెల్లకాగితం తీసి దాని మీద వున్న రెండు ఫోన్ నెంబర్లు చూసాను.

'అరేయ్ అబ్బాయ్. నువ్వు నాకోపని చేసిపెట్టాలిరా. అతి ముఖ్యమైన పని అది. మర్చిపోవద్దు.' అన్నాడు బాబాయ్ ఆరోజు.

'ఇదిగో.. ఈ భగవద్గీత మధ్యలో.. ఈ కాగితం మీద రాసి రెండు ఫోన్ నెంబర్లు పెడుతున్నాను. నేను చనిపోయిన వెంటనే ఈ నెంబర్లకు ఫోన్ చేసి ఆ విషయం తెలియచేయ్ మర్చిపోవద్దు.' అన్నాడు.

ఆ మాటలకు ముందు ఉలిక్కిపడి, ఆ తరువాత అయోమయంగా బాబాయి వంక చూసాను. నా భయం గ్రహించినట్టు- ''ఖంగారు పడకు- ముందు జాగ్రత్తగా చెబుతున్నాను. ఏదో ఒకరోజు 'ఆచావు' ఎవరికయినా రాక తప్పదుగా.'' అన్నాడు బాబాయి నవ్వుతూ.

బాబాయి తన చావును ముందే కనిపెట్టాడా! అందుకే ఎవర్నీ కంగారు పెట్టకుండా.. నిద్రలోనే మృత్యుదేవతను ఆహ్వానించి అంత సుఖమైన చావును పొందగలిగాడా అనుకున్నాను.

ఈ రెండు ఫోన్ నెంబర్లు ఎవరివా అని అక్షరాల మీదికి కళ్ళు సారించిన నేను ఆశ్చర్యపోయాను.

నాకళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి. నేల మీద నిద్రపోతున్నట్లున్న ఆయన ముఖం వంక చూస్తూ 'బాబాయ్! నీ జన్మ ధన్యం' అనుకున్నాను.

రావలసిన వాళ్ళంతా వచ్చారు. అందర్నీ ఆశ్చర్యంలో ముంచుతూ 'సరోజిని ఐ హాస్పటల్' నుంచి స్టాఫ్ కూడా వచ్చి బాబాయి కళ్ళు పట్టుకెళ్ళారు నేను ఫోన్ చేసిన వెంటనే.

'దహన సంస్కారానికి ఏర్పాటు చెయ్యాలి. కుండ ఎవరు పట్టుకుంటారు' తల నెరిసిన దగ్గర బంధువు ఒకాయన అన్నాడు.

''ఇంకెవరు. పెద్దల్లుడే'' అన్నారు ఎవరో.

వెంటనే పెదబావ ఖంగారుపడుతున్నట్లున్న గొంతుతో ''తల్లిదండ్రులు బ్రతికున్నవాళ్ళు చేయకూడదటగా. మా అమ్మ చెప్పింది'' అన్నాడు. ''అయితే చిన్నల్లుడు. ఆయనకు తల్లిదండ్రులు లేరుగా'' అన్నాడు ఆ దగ్గర బంధువే.

''ఆ.. నేనా.. నేను చెయ్యొచ్చు. కానీ ఈమధ్య నాకు ఆరోగ్యం బాగుంటంలేదు. పదిరోజులు తడిబట్టలూ, ఆలస్యపు భోజనాలూ కష్టమవుతుందేమో'' అని నీళ్ళు నమిలాడు చిన్నబావ.

అంతటితో ఊరుకోక నావంక చూపిస్తూ 'ఉన్నాడుగా ఆ అబ్బాయి.. వరుసకు కొడుకు.. పైగా చిన్నప్పటి నుంచీ ఆయన్నే నమ్ముకున్నవాడు..'' అన్నాడు. ఆ మాటల్లోని వ్యంగ్యం అర్ధమయిన నేను పట్టించుకోలేదు. ఆ సమయంలో నా మనసంతా నిండిన భావం ఒకటే.. 'ఆయనకు తలకొరివి పెట్టే అవకాశం నాకు వస్తే అంతకన్నా అదృష్టం ఇంకేముంటుంది. కానీ-' అని అనుకుంటుండగానే గాంధీ హాస్పటల్ నుంచి శవ వాహనం వచ్చి ఇంటి ముందాగింది.

అందరూ ఆశ్చర్యంతో నోరెళ్ళబెట్టుకుని చూస్తుండగానే బాబాయి శవాన్ని అందులోకి ఎక్కించారు. రేపటి డాక్టర్లను తయారు చేయటం కోసం ఆ పురుషోత్తముడి శరీరం మెడికల్ కాలేజీకి వెళ్ళిపోయింది.

బాబాయి నాకు చెప్పివెళ్ళిన రెండో ఫోన్ అదే.

నా దృష్టిలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగిపోయిన బాబాయికి- వెళ్ళిపోతున్న ఆయన దేహానికి ఆఖరి నమస్కారం చేస్తూ మనసులో గర్వంగా 'ఎవరా అన్నది మనిషి చనిపోయిన తర్వాత ఎందుకూ పనికిరాడని..' అనుకున్నాను.

## వర్రీలేదు

''హరీ! ఇలా అప్పులు చేస్తూపోతే నీ సంగతి తెలిసిన వారెవ్వరు ఆ తరువాత అప్పివ్వరు'' స్నేహితుడు సలహా యిచ్చాడు.

''నాకా వర్రీ లేదు. ఈవూరి జనాభా లక్షకు పైగావుంది'' అన్నాడు హరి.

## దొంగ!

''మీవద్ద దొంగలొస్తే కరిచే కుక్కలున్నాయా?'' అడిగాడు గంగయ్య.

''ఓ ఉన్నాయే! ఆ గదిలోవున్న కుక్కల్లో మీకేది కావాలో చెప్పండి'' అన్నాడు కుక్కలమ్మే ఆసామి.

''ఏమయ్యా! ఈ కుక్క నన్ను కరిచింది'' రిపోర్టు చేశాడు గంగయ్య.

''నేను ముందే చెప్పలా! దొంగొస్తే కుక్క కరుస్తుందని.''

## ఇల్లు

''మీరింత గొప్ప యిల్లు ఎలా కట్టారు?'' ప్రశ్నించాడు ఇన్‌కంటాక్స్ ఆఫీసరు.

''తుఫాను బాధితులకోసం వసూలు చేసిన డబ్బుతో కట్టారనుకొన్నారేమో! అదేంకాదు. ఈ డబ్బులు పదేళ్ళక్రితం మానాన్న యిచ్చినవి'' అన్నాడు అప్పారావు.

## మొక్కు

''నిజం చెప్పండి, ఏమని మొక్కుకొన్నారు?'' అంది భార్య గుడి నుండి వస్తూ.

''ఇంకో జన్మలో కూడా నీవే నా పెళ్ళాం కావాలనీ, ఇంటి పనంతా నేనే చేయాలనీ దేవుణ్ణి మొక్కుకున్నానే. నీమీదొట్టు'' అన్నాడు భర్త వణుకుతూ.

**- కలవకుంట్ల గురునాథపిళ్ళై** (మదనపల్లె)

